NIZAMABAD EDITION

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | గురువారం 24 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 239 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండలం రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com











# మృత్యుపాశాలు

## ఈదురు గాలికే తెగిపడేలా

నిజామాబాద్ నగరంలోని వాణిజ్య ప్రాంతాలే కాకుండా, కొత్తగా విస్తరించే ప్రాంతాల్లో సైతం విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఇవే కాకుండా కేబుల్ వైర్లు తగిలి ఎక్కడ కిందపడతామో అని వాహనదారులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గాలి దుమారాలతో కిందకు వేలాడుతున్న తీగలను సంబంధిత అధికారులు సరిచేయించడం లేదు. నగరంలో వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం.

ఇప్పుడిప్పుడే వేగంగా నివాసాలు విస్తరించే వినాయక్‌నగర్ షిర్డి సాయికృపానగర్.. రోడ్డు నంబరు 7లో ఓ చోట స్తంభానికి ఉన్న తీగలు చేతికి అందే ఎత్తులో వేలాడుతున్నాయి. అవి కరెంటు తీగలో, కేబుల్‌వో అర్థం కాక అటువైపు వెళ్లే కాలనీ వాసులు ప్రాణభయంతో వణుకుతున్నారు. ద్విచక్రవాహనదారుల మెడకు తగిలే ఎత్తులోనే లైన్‌లు ఉన్నాయి.

నగరంలో నిత్యం రద్దీగా ఉండే కుమార్‌గల్లీలోని ఏ విద్యుత్తు స్తంభాన్ని చూసినా ప్రమాదకరంగానే దర్శనమిస్తున్నాయి. గృహ, వాణిజ్య కనెక్షన్ల తీగలు కుప్పలుగా చుట్టి ఉన్నాయి. వీటికి కేబుల్ తీగలు తోడయ్యాయి. కొన్ని తెగిపోయి కిందకు వేలాడుతున్నాయి. కొత్తగా వచ్చే ద్విచక్రవాహనదారుల మెడకు ఉచ్చులా బిగుసుకు పోతుండటంతో ప్రాణభయంతో అల్లాడిపోయే పరిస్థితి.

**నిప్పు రవ్వలు ఎగిసిపడుతూ..**

నగరంలోని అంబర్‌పేట్ జవహర్ రోడ్డులో 40 ఏళ్ల నుంచి వ్యాపార సముదాయాలు కొనసాగుతున్నాయి. అసలే ఇరుకు రోడ్లు.. ఆపై ఇనుప స్తంభాలకు వేలాడే విద్యుత్తు, కేబుల్ వైర్లు ప్రమాదకరంగా మారాయి. ఏళ్లుగా వీటిని పట్టించుకోవడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. ఒక్కోసారి గాలులకు తీగలు అంటుకుని మంటలు, నిప్పు రవ్వలు ఎగిసిపడుతున్నాయన్నారు.

వీక్లీమార్కెట్‌లో పలు స్తంభాల నుంచి దుకాణాలకు వెళ్లే సర్వీస్ వైర్లు ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్నాయి. తీగలు సాగిపోయి మరీ కిందకు వేలాడుతుండగా.. మండపాల నుంచి విగ్రహాలను తరలించేందుకు, భారీ వాహనాలు వచ్చివెళ్లేందుకు ఇబ్బందులు తప్పడం లేదు.

నగరంలోని మార్కెట్ నుంచి గోల్‌హన్మాన్‌కు వెళ్లే మార్గంలో.. ఒక స్తంభంపై సర్వీస్ వైర్లు గజిబిజిగా వేలాడుతున్నాయి. మరోవైపు కేబుల్ వైర్లు అడ్డదిడంగా వేలాడదీశారు. గట్టిగా గాలి వీస్తే తెగిపోయేలా ఉన్నాయి. ఇళ్లకు వెళ్లే కనెక్షనో ఏదో, కేబుల్ తీగ ఏదో తెలియక సిబ్బంది ఇక్కట్లకు గురవుతున్నారు.

# గాంధారిలో ఘనంగా గణేష్ నిమజ్జనం



## భక్తిశ్రద్ధలతో గణనాథునికి వీడ్కోలు.. పటిష్ట బందోబస్తు

**గాంధారి, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి )**

గాంధారి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వివిధ గణేష్ మండళ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా గాంధారి వాగు వద్దకు తరలించి నిమజ్జనం చేశారు.డప్పులు, బ్యాండ్ మేళాలు, భక్తిగీతాలు, జై గణేశ్ నినాదాలతో నిమజ్జన ఊరేగింపులు ఉత్సాహంగా సాగాయి. యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన - మిగతా2లో



# యువత ప్రాణాలు తీస్తున్న మద్యం..

## తడి హిప్పర్గా గ్రామస్తుల విప్లవాత్మక

**మద్నూర్ సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి )**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం తడి హిప్పర్గామద్యం మహమ్మారి సృష్టిస్తున్న అలజడికి అడ్డుకట్ట వేసేందుకు ఒక గ్రామం ఏకమైంది. విచ్చలవిడి మద్యపానం వల్ల ప్రాణాలు కోల్పోతున్న యువతను కాపాడుకునేందుకు, కుటుంబాల్లో శాంతిని నింపేందుకు తడి హిప్పర్గా గ్రామస్తులు ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో మద్యాన్ని పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేస్తూ గ్రామ - మిగతా2లో



# తాహసిల్దార్ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం

## తీవ్ర ఇబ్బందుల్లో మండల ప్రజలు, రైతులు





**ఇందల్వాయి, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి ):** మండల తాహసిల్దార్ కార్యాలయంలో అధికారుల, సిబ్బంది అలసత్వం, నిర్లక్ష్య వైఖరి సరికొత్త పరాకాష్టకు చేరింది. పాలనను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటు న్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల పలు కీలక పనులు పూర్తిగా నిలిచిపోయాయి. దీనితో రోజువారీగా కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ముఖ్యంగా రెవెన్యూ విభాగానికి సంబంధించి భూముల సర్వే, మ్యుటేషన్లు, పాస్ పుస్తకాల సవరణలు, వారసత్వ హక్కుల బదిలీ వంటి పనుల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. రోజులు, వారాలు గడుస్తున్నా అధికారులు సాంకేతిక కారణాలు, విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తాహసిల్దార్ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం

# తీవ్ర ఇబ్బందుల్లో మండల ప్రజలు, రైతులు




**ఇందల్వాయి, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి ):** మండల తాహసిల్దార్ కార్యాలయంలో అధికారుల, సిబ్బంది అలసత్వం, నిర్లక్ష్య వైఖరి సరికొత్త పరాకాష్టకు చేరింది. పాలనను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటు న్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల పలు కీలక పనులు పూర్తిగా నిలిచిపోయాయి. దీనితో రోజువారీగా కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

**భూ సమస్యలు, మ్యుటేషన్ల కోసం నెలల తరబడి నిరీక్షణ:**
ముఖ్యంగా రెవెన్యూ విభాగానికి సంబంధించి భూముల సర్వే, మ్యుటేషన్లు, పాస్ పుస్తకాల సవరణలు, వారసత్వ హక్కుల బదిలీ వంటి పనుల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. రోజులు, వారాలు గడుస్తున్నా అధికారులు సాంకేతిక కారణాలు, విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే రెవెన్యూ పత్రాలు తప్పనిసరి కావడంతో, పనులు పూర్తికాక ఎంతోమంది రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.

**సర్టిఫికెట్లు రాక విద్యార్థుల అవస్థలు:**
మరొకవైపు రాబోయే విద్యాసంవత్సరం అడ్మిషన్లు, స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగ దరఖాస్తుల కోసం అవసరమైన కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాల (సర్టిఫికెట్లు) కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నిరాశే ఎదురవుతోంది. మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకొని గడువు ముగిసినా అధికారుల డిజిటల్ సంతకాలు కాకపోవడంతో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లోనే మూలుగుతున్నాయి. సమయానికి సర్టిఫికెట్లు అందక విలువైన అవకాశాలు చేజారిపోతున్నాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సమయపాలన కరువైంది -- గైర్హాజరుపై మండిపాటు:**
కార్యాలయంలో పనిచేసే పలువురు అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయానికి విధుల హాజరు కాకపోవడం, వచ్చిన కొద్దిసేపటికే పనుల సాకుతో బయటకు వెళ్లడం సాధారణంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి ఆటోలు, బస్సులు మారి ఎన్నో ఆశలతో కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు అధికారుల కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తుండటంతో నిరాశతో వెనుదిరగాల్సి వస్తోంది. ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు చేసినా క్షేత్రస్థాయిలో పరిష్కారం చూపడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి:**
ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఇందల్వాయి తాహసిల్దార్ కార్యాలయంపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, ప్రత్యేక క్యాంపులు నిర్వహించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు. అలాగే విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై, సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు అవస్థలకు గురవుతున్నారు ఏమన్నా అంటే ఎస్ఐఆర్ పేరిట విధులకు డుమ్మా కొడుతూ ప్రజలతో ఆటలు ఆడుతున్న అధికారులను వెంటనే విధుల నుండి తొలగించి ప్రజలకు సమస్యల పట్ల పరిష్కారం చూపాలని ప్రజలతో ఆడుకోవడం సరికాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కుల ఆదాయాల సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. లోపల ఎన్నో విధాలుగా సమస్యలకు గురవుతున్న రైతులు ప్రజలు నెలల తరబడి ఏదన్న పని అడిగితే తిరగవలసిందే గాని పని జరగకపోవడం చాలా విచారకరమని ప్రజలు వాపోతున్నారు ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి ప్రజలను ఇబ్బందులు పెట్టడం మానుకోవాలని సూచించారు.

---

## పెద్ద వాల్గొట్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో హోమం అన్నదానం



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలో పెద్ద వాల్కోట్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణపతి హోమం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు హోమంలో భాగంగా గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడి పంటలు సమృద్ధిగా పండాలని హోమం నిర్వహించారు గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఫ్రెండ్స్ యూత్ కృతజ్ఞతలు తెలియజేశారు

## నిజామాబాద్ రూరల్, డిచ్ పల్లి మండలాల్లో ఎమ్మెల్యే పరామర్శలు

**పలు కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**





నిజామాబాద్ రూరల్ మండలం కేశాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ కీ ॥ శే. గ్రామంలో మాజీ సర్పంచ్ గంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కీ॥ శే సీ.హెచ్. బుచ్చారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అటు డిచ్ పల్లి మండలం నడిపల్లి గ్రామంలో వార్డు సభ్యులు విజయకాంత్ కు ఇటీవల పితృవియోగం తో పాటు వారి సోదరుడు మరణించగా వారి నివాసానికి ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం రాంపూర్(డి) గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు విజయ్ కి ఇటీవల పితృవియోగం కలుగుగా వారి కుటుంబ సభ్యలను పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సీరం నర్సయ్య కు ఇటీవల మాతృవియోగం కలుగుగా వారి నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అటు బీబీపూర్ తాండా లో ఇటీవల మరణించిన కాట్రోత్ తారసింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబర్ సింగ్, నాయకులు పొలసాని శ్రీనివాస్,అమృతాపూర్ గంగాధర్, తారాచంద్, ఉమ్మాజి నరేష్, రాంచందర్ గౌడ్, ధర్మగౌడ్, రూరల్ మండల అధ్యక్షులు జనార్దన్, మోహన్ , ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నరు

## రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం.



**రెంజల్, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షుడు ఏకార్ పాషాను బజరంగ్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో కుల,మతాలకు అతీతంగా పాల్గొని తమకు తోచిన సహాయ,సౌకర్యాలను గణేష్ మండపాలకు అందజేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం రూట్ మ్యాప్ పరిశీలించిన బోధన్ ఆర్డీవో ఎం.విజయ కుమారి ఏ సిపి శ్రీనివాస్..



**ప్రజా జ్యోతి ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ సెప్టెంబర్ 23 ...** బోధన్ పట్టణంలో ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం నిమజ్జన శోభాయాత్ర నిర్వహించే మార్గాన్ని అధికారులు పరిశీలించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రూట్ మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారించారు. శోభాయాత్ర సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. వినాయక నిమజ్జన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు.

## శ్రీ ఓం గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**అన్నదానంలో పాల్గొన్న సీపీ**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గల శ్రీ ఓం గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీ సాయిచైతన్య, అదనపు కలెక్టర్ భుజంగా రావ్ లు పాల్గొన్నారు. మొదట పూజా కార్యక్రమం అనంతరం పోలీస్ కమిషనర్, అదనపు కలెక్టర్ లు కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వయంగా భోజనం వడ్డించారు. అన్నదానంలో స్నేహా సొసైటీ , గ్రేసీ ఆర్గనైజేషన్ విద్యార్దులు, అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) శుభం ప్రకాష్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియా, అసిస్టెంట్ కలెక్టర్ సురేష్, ప్రొబ్షనరీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, జిల్లా ఫైర్ ఆఫీసర్ పరమేశ్వర్, డీఎంహెచ్ వో రాజశ్రీ, జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, నిజామాబాద్ టౌన్ ఏసిపి ప్రకాష్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్యాపకులు విద్యార్థులకు ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్

**ఇంటర్ విద్య అధికారి రవికుమార్**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశానుసారం ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని అధ్యాపకులకు,విద్యార్థులకు ఇకనుండి ఖచ్చితంగా ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ (ఎఫ్.ఆర్.ఎస్) అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. ఉదయం తొమ్మిదిన్నరకు, సాయంత్రం నాలుగు గంటలకు అధ్యాపకులు, విద్యార్థులు ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ వేయాల్సి ఉంటుందని అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఇంటర్ విద్య కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐఈవో మాట్లాడుతూ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థిని, విద్యార్థుల అటెండెన్స్ ఫేస్ రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత ప్రతిరోజు ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే అధ్యాపకులకు తప్పనిసరిగా ఈ నియమాన్ని ఇదివరకు అమలు చేయడం జరిగిందని, ప్రస్తుతం మరింత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.కళాశాలలు ప్రారంభమై నాలుగు నెలలు కావస్తున్నందున ప్రతి కళాశాలలో ఇది వరకే రెండు యూనిట్ టెస్ట్ లు పూర్తి చేయడం జరిగిందని, మూడవ యూనిట్ టెస్ట్ నిర్వహించడంతో పాటు అర్థ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ప్రిన్సిపల్ లను ఆదేశించారు. కళాశాలలో అన్ని రికార్డులను ఫైళ్లను క్రమ పద్ధతిలో నిర్వహించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థినీ, విద్యార్థులను అధ్యాపకులు గుర్తించి వారిని కనీసం పాస్ మార్కుల కోసమైనా సిద్ధంగా ఉండేట్టు ప్రిన్సిపాల్ అధ్యాపకులకు తగిన సూచనలు చేయాలని ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. అలాగే ఈనెల 26వ తేదీ వరకు అన్ని జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు చేసుకునేందుకు మరోసారి ఇంటర్ బోర్డు అవకాశం కల్పించిందని తెలియజేశారు. ఇంకా మిగిలిపోయిన విద్యార్థుల అడ్మిషన్లను చేయాలని, ఇతర అన్ని అడ్మిషన్ ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26వ తేదీ వరకు సమయం ఉందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి స్పష్టం చేశారు.అలాగే ఇప్పటికే అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగ శాలలు సిద్ధంగా ఉన్నాయని తరగతుల ప్రారంభించేం దుకు ప్రయోగశాలలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రయోగశాలల సమస్యలు పరిష్కరించి అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేయాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. దీనికోసం అవసరమైన కళాశాలల ప్రిన్సిపాల్ లు తమ ప్రతిపాదనలు జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయానికి పంపాలని సూచించారు.అలాగే ఇంకా "యుడైస్" పూర్తికాని విద్యార్థుల సమస్యలు పరిష్కరించి పూర్తి చేయాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు.

## కొండాపూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరం అని కొండాపూర్ సర్పంచ్ నీరటి మానస శ్రీధర్ తెలిపారు దీనికి సహకరించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు గ్రామానికి మంజూరైన చెక్కులు దొనపల్లి రాధా48,500, మెండే ఆశన్న 25000, ముక్కెర సాయిలు 19500, ఆలకుంట పరిమళ,8000, విలువైన చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మానస శ్రీధర్, ఉప సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల జగన్, నల్ల బుచ్చన్న, శేఖర్ గౌడ్, చంద్ర గౌడ్ గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన

**రామ్‌లక్ష్మణ్‌పల్లిలో సెర్ప్ డైరెక్టర్ గోపాల్‌రావు పర్యటన**



**గాంధారి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని రామ్‌లక్ష్మణ్‌పల్లి గ్రామంలో బుధవారం చేయూత పెన్షన్ దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను సెర్ప్ డైరెక్టర్ గోపాల్‌రావు పరిశీలించారు. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వెరిఫికేషన్ ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామంలో పాఠశాల విద్యార్థుల డ్రెస్‌ల స్టిచ్చింగ్ ప్రక్రియను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ దామోదర్‌రెడ్డి, ఎంపిడిఓ రాజేశ్వర్, పెన్షన్ డీపీఎం, సర్పంచ్ అనిల్, పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారిలో ఘనంగా గణేష్ నిమజ్జనం

-మొదటిపేజీ తరువాయి

గణేష్ విగ్రహాల అలంకరణలు, ఊరేగింపులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి గణపతులను దర్శించుకున్నారు.గాంధారి మండల కేంద్రంలో త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణపతి విగ్రహాన్ని జేసీబీపై ఏర్పాటు చేసి ఊరేగింపుగా తరలించారు. యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. వాగు వద్ద పోలీసులతో పాటు గ్రామపంచాయతీ, తహసీల్దార్, ఎంపీడీవో, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నారు. మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు.త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో నిమజ్జన జరిగిన కార్యక్రమంలో పోలీస్ బంతిలాల్ , విలేకరి రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజ్, పంచాయతీ సిబ్బంది, తహసీల్దార్, ఎంపీడీవో సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది,శ్రీ ధనలక్ష్మి ఎర్త్ మూవర్స్ యజమాని మంజ దౌలత్ రామ్, శ్రీ బాలాజీ ఇంజనీరింగ్ యజమాని రాజ్ కుమార్ యువకులు నితీష్, కార్తీక్, నీతిష తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది.

# ఎల్లారెడ్డిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -23(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ నిమజ్జన కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధి శ్రీధర్ గుప్తా అధ్యక్షత వహించగా, సంఘం కోశాధికారి సాయినాథ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఓర విట్టల్ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం వినాయక విగ్రహాన్ని మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి సమీప చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో సిద్ధి చక్రధర్, ముప్పిడి భైరవ ప్రసాద్, డాక్టర్ మారుతి రావు, పార్థసారథి, నాగేశ్వరరావు, రాచకొండ హరిబాబు, రాచకొండ సందీప్, కాపర్తి శ్రీధర్, తోట విద్యాసాగర్, కాపర్తి శివ, ఓర వీరేశం గుప్తా తదితర ఆర్యవైశ్య సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హాజీపూర్ తాండలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -23(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తాండలో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా తాండలోని చిన్నారులు,మహిళలు పెద్దలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డీజే సౌండ్ సిస్టం మధ్య కోలాహలంగా నృత్యాలు చేస్తూ, భక్తి శ్రద్ధలతో గణేష్ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి సమీప చెరువులో నిమజ్జనం చేశారు.

# యువత ప్రాణాలు తీస్తున్న మద్యం.. తడి హిప్పర్గా గ్రామస్తుల విప్లవాత్మక

-మొదటిపేజీ తరువాయి

సర్పంచ్ కె. అశ్విని గారికి గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజా ప్రతినిధులు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

**వాహనాల వేగం.. నిండు ప్రాణాల బలి:**

గ్రామంలో మద్యం విచ్చలవిడిగా దొరుకుతుండటంతో ఎంతోమంది యువకులు మద్యానికి బానిసలవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మత్తులో వాహనాలను మితిమీరిన వేగంతో నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రమాదాల వల్ల కొందరు అక్కడికక్కడే మరణిస్తుండగా, మరికొందరు తీవ్ర అంగవైకల్యానికి గురై కుటుంబాలకు భారంగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటు కుటుంబాల్లో నిత్యం గొడవలు, అటు రోడ్డు ప్రమాదాలతో గ్రామం అతలాకుతలమవుతోందని వారు వాపోయారు.

**కిరాణా దుకాణాలపై నిఘా -- ఉల్లంఘిస్తే రూ. 5,000 జరిమానా:**

గ్రామ శ్రేయస్సు కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామస్తులు అత్యంత కఠినంగా అమలు చేయనున్నారు. గ్రామంలోని ఏ కిరాణా దుకాణంలోనైనా మద్యం (సింధి, దారు) విక్రయించినా, లేదా ఎవరైనా తాగి పట్టుబడినా వారికి రూ. 25,000/- కఠిన జరిమానా విధిస్తామని హెచ్చరించారు.తెలియకుండా విక్రాస్తున్నారు అని తెలిపినవరికి 5000/-రూపాయలు బహుమతిగా అందేస్తాము అని ప్రకటించారు యువత భవిష్యత్తును, గ్రామం ప్రశాంతతను కాపాడటానికి గ్రామ పెద్దలు తీసుకున్న ఈ గట్టి నిర్ణయానికి ముఖ్యంగా మహిళల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది.

**మద్దతు తెలిపిన ముఖ్య సాక్షులు/గ్రామస్తులు:**

ఈ విప్లవాత్మక నిర్ణయానికి మద్దతుగా గ్రామానికి చెందిన సుమారు 45 మందికి పైగా పురుషులు, మహిళలు సంతకాలు చేసి సర్పంచ్‌కు అందజేశారు. వారిలో ముఖ్యులు:

లి సందీప్, కె. సురేష్, వి. గంగారామ్, టి. శంకర్, హెచ్. గణపత్, ఎస్.కె. మునీర్, బి. గంగాధర్, ఆర్. శివరామ్, బి. రామ్ మహరాజ్, కె. రాజు, ఇ. దత్తు, ఎస్.కె. గౌస్.

లి ఎ. కమలాబాయి, బి. శాంతాబాయి, బి. నామ్‌దేవ్, ఎస్.కె. మీరా, ఎస్. బాలాజీ, ఎస్.కె. అలీ, వి. మారుతి, ఎస్.కె. ఇర్ఫాన్, ఎస్.కె. యూసుఫ్, హెచ్. హన్మంత్, ఎస్. ప్రహ్లాద్, ఎస్.కె. గఫూర్, బి. రమేష్, బి. ప్రకాష్, జి. చంద్రపాల్, సి. మహాదేవ్, డి. సునీల్ మరియు ఇతరులు ఈ తీర్మానంపై సంతకాలు చేశారు.

# రెండు బైకులు ఢీ ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం






**కామారెడ్డి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో భార్యాభర్తలు దుర్మరణం చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామారెడ్డి మండల కేంద్రంలోని లక్ష్మీ నగర్ కాలనీ వద్ద జరిగిన ఘటనలో మద్దికుంట గ్రామానికి చెందిన దుంపల రాజయ్య (45) అతని భార్య దుంపల బాలమణి (38) బైక్ పై వెళ్తుండగా,రామారెడ్డి కి చెందిన టి. రాఘవేంద్ర (22), ఎం.నరేందర్ (22) ప్రయాణిస్తున్న బైక్ వేగంగా ఎదురెదురుగా వచ్చి ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో రాజయ్య అక్కడికక్కడే మృతి చెందగా,తీవ్ర గాయాల పాలైన బాలమణి ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది అని సమాచారం. క్షతగాత్రులైన మరో బైక్ పై ఉన్న యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానికుల సమాచారం.

# 40 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం

**కుర్మా యువజన సంఘం ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో కుర్మా యువజన సంఘం ఆధ్వర్యంలో తరతరాలుగా కొనసాగుతున్న ఆచారాన్ని ఘనంగా నిర్వహించారు. గత 40 సంవత్సరాలుగా ఆనవాయితీగా కొనసాగుతున్న సంప్రదాయంలో భాగంగా కుర్మా యువజన సంఘం సభ్యులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీగా వస్తోందని సంఘం సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా కుర్మా యువజన సంఘం సభ్యులు డొల్లు తాళాలతో అంబేద్కర్ యువజన సంఘం వద్దకు చేరుకున్నారు. అక్కడ గణనాథునికి పసుపు, కుంకుమ, కొబ్బరికాయతో ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. అనంతరం గణనాథుని ప్రసాదాన్ని కులస్తులకు పంపిణీ చేశారు. గత నాలుగు దశాబ్దాలుగా ఎలాంటి విరామం లేకుండా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తున్నామని, తమ పూర్వీకుల నుంచి వచ్చిన ఆచారాన్ని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడంతో పాటు మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువత కూడా ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. గణనాథుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుర్మా యువజన సంఘం అధ్యక్షుడు బుల్లె బాలమల్లు, క్యాషియర్ ఎస్.పీ. మహిపాల్, అశోక్, ప్రణీత్, మహేష్, డిష్ ప్రవీణ్, కొన్నింటి రవి, ప్రశాంత్, చిన్న మహిపాల్, నవీన్, కొకట్ల రమేష్, దుబ్బాక ప్రవీణ్, పాల్వంచ రాజేందర్, దుబ్బాక పోచయ్య, దుబ్బాక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ దాతకు సన్మానం.

**సర్వజనిక్ గణేష్ మండలి వద్ద అన్నదానం చేసిన ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు. లచ్చావార్ నితిన్.**





**రెంజల్, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో శ్రీ సార్వజనిక్ గణేష్ మండలి వద్ద ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు లచ్చావార్ నితిన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విగ్రహ దాత అయినటువంటి కొత్వాల్ సాయిలుకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఓబీసీ సెల్ మండలధ్యక్షుడు లచ్చావార్ నితిన్ మాట్లాడుతూ సాటాపూర్ గ్రామంలో గల శ్రీ సార్వజనిక్ గణేష్ మండలి వద్ద విగ్రహ దాతకు సన్మానించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించినటువంటి గ్రామ కమిటీకి మరియు గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ పెద్దలు,గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సిసి ఏ సర్టిఫికెట్ పొందిన ఇందుర్ హైస్కూల్ విద్యార్థులు..




**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్.23.** బోధన్ పట్టణంలోని ఇంటర్ హైస్కూల్లో ఎన్సిసి సర్టిఫికెట్ కోర్స్ కంప్లీట్ చేసుకున్న ఎన్సిసి క్యాండెట్లకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి 12.. ౧. బి య.న్ ఎన్సిసి నిజామాబాద్. బలవందర్ సింగ్. సుబేదార్ సింగ్ చేతుల మీదుగా విద్యార్థులకు ఎన్సిసి సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది . 56. మంది ఎన్సిసి క్యాండిడేట్లకు సర్టిఫికెట్ల ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్సిసి క్యాండెట్లను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్ మాట్లాడుతూ మన పాఠశాలలో 15. బ్యాచ్లకు ఎన్సిసి ట్రైనింగ్ పొందిన విద్యార్థులను చూస్తుంటే నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన పాఠశాలలో ఎన్సిసి సర్టిఫికెట్ పొందిన విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడడం నాకు చాలా గర్వకారణంగా ఉందన్నారు. అలాగే ఈ సందర్భంగా కిషోర్ సార్ మాట్లాడుతూ ఎన్సిసి సెకండ్. బి సాయిలును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జ్ స్వాతి మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# బోధన్ రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక.



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 23..** బోధన్ మండలం లంగాపూర్ జెడ్పి ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి కుష్టి పోటీలకు ఎంపికయ్యారు నిజాంబాద్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఎస్ జి ఎస్ అండర్ 14 అండర్ 17 కుష్టి పోటీల్లో గంగోత్రి విజువల్ హిందూబాయి పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యకుమార్ పిడి సునీత ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

# రూపాయలు 755. ప్రీమియం. రూపాయలు. 15. లక్షల బీమా మృతుడి తల్లికి చెక్ అందజేత.



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 2 3..** బోధన్ డివిజన్లోని సాలుర మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన శేరే నాగనాథ్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆయన తీసుకున్న పాలకు నివా బూప పాలసీ ద్వారా మంజూరైన.15. లక్షల తన తల్లి రుక్మిణి బాయి కీ నిజాంబాద్ తపాలా శాఖ సూపర్నెంట్ చెక్కును అందజేశారు సంవత్సరానికి ప్రీమియం . 755. రూపాయలతో తీసుకున్న ఈ పాలసీ కుటుంబానికి ఆసరా నిలుస్తుంది గ్రామీణ ప్రజలు ఇలాంటి పోస్టల్ బీమా పథకాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు

# కేజీబీవీ వసతి గృహంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి)** రామారెడ్డి కేజీబీవీ పాఠశాల వసతి గృహంలో బుధవారం విద్యార్థినుల కోసం ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. సురేష్ మాట్లాడుతూ కళ్ళు మన శరీరంలోని అత్యంత విలువైన మరియు ముఖ్యమైన అవయవాలలో ఒకటని తెలిపారు. చిన్న వయస్సులోనే కంటి సమస్యలను గుర్తించి తగిన సమయంలో వైద్య సలహాలు, చికిత్సలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థులు కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, టీవీలు మరియు ఇతర డిజిటల్ స్క్రీన్‌లను చూడకుండా తగిన విరామాలు తీసుకోవాలని సూచించారు. చదువుకునే సమయంలో సరైన వెలుతురు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అలాగే పిల్లల కంటి ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో అవసరమని వైద్యులు వివరించారు. ఆకుకూరలు, క్యారెట్, పండ్లు, కూరగాయలు, పాలు, గుడ్లు, పప్పుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవాలని సూచించారు. శిబిరంలో విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి ఆరోగ్యం మరియు వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన కల్పించారు. అవసరమైన విద్యార్థులకు తదుపరి వైద్య పరీక్షలు మరియు చికిత్స కోసం తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డా. సురేష్, మెడికల్ ఆఫీసర్, డా. మారుతి బాబు, మెడికల్ ఆఫీసర్ హరికిషన్, ఆప్తాల్మిక్ పారామెడికల్ ఆఫీసర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ వనిత, స్కూల్ హెల్త్ సూపర్‌వైజర్ రాజిత, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ అభియాన్‌తో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం కోటాల్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్, సీడీపీఓ సుజాత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మాజ ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించి, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, విద్యా కార్యక్రమాల గురించి వివరాలు తెలుసుకున్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమం ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు సమతుల్య ఆహారం అందించేలా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మెరుగైన సేవలు అందేలా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యకు గ్రామ పంచాయతీ తరఫున ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పోషణ్ అభియాన్ వంటి కార్యక్రమాల ద్వారా గ్రామ ప్రజల్లో ఆరోగ్యం, పోషకాహారంపై మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల హాజరు, వారికి అందుతున్న పౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రత, విద్యా బోధన తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సురేఖ, వార్డు సభ్యులు గీత, లత, వీఓ అధ్యక్షురాలు లావణ్య, పంచాయతీ సెక్రటరీ దేవలక్ష్మి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థుల సహకారంతో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# తల్లుల చేతుల మీదుగా మొక్కలు నాటించిన పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ పాఠశాల









**'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమంలో ఘనంగా మొక్కల నాటకం**

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడంతో పాటు ప్రతి ఒక్కరిలో మొక్కల సంరక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా చిన్నమల్లారెడ్డి గ్రామంలోని పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ప్రత్యేకంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లులను కార్యక్రమానికి ఆహ్వానించి, వారి చేతుల మీదుగా పాఠశాల ఆవరణలో పలు రకాల మొక్కలను నాటించారు. తల్లుల చేతుల మీదుగా మొక్కలు నాటించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. మొక్కలు నాటిన అనంతరం వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, దానిని నిరంతరం సంరక్షించాలని ఉపాధ్యాయులు సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటికి క్రమం తప్పకుండా నీరు పోసి, పెరిగేలా సంరక్షించినప్పుడే కార్యక్రమం సార్థకమవుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, చిన్ననాటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, చెట్ల ప్రాధాన్యత, పచ్చదనం అవసరంపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో మరిన్ని మొక్కలు నాటి, వాటిని విద్యార్థులు దత్తత తీసుకుని సంరక్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, రాజ్యలక్ష్మి, సుశీల, ఉమారాణి, షహీన్, శివరాజు, సీఆర్పీ చిరంజీవి, పీఈటీ గణేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లులు, విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కామారెడ్డి జిల్లా బాలికల జట్టు

**ప్రతిభ కనబరిచిన 14 మంది క్రీడాకారిణుల ఎంపిక**

**క్రీడాకారిణులను అభినందించిన కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన సౌ జూనియర్ బాలికల కబడ్డీ సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ నెల 13న కామారెడ్డి జిల్లా శిశు మందిర్ పాఠశాలలో సౌ జూనియర్ బాలికల కబడ్డీ సెలక్షన్స్ నిర్వహించారు. సెలక్షన్స్‌లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పలువురు క్రీడాకారిణులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడాకారిణుల ఆటతీరు, నైపుణ్యం, చురుకుదనం, జట్టు సమన్వయం తదితర అంశాలను పరిశీలించిన ఎంపిక కమిటీ ప్రతిభావంతులైన 14 మంది క్రీడాకారిణులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసింది. ఎంపికైన క్రీడాకారిణులకు తాడ్వాయి మండల కేంద్రంలోని మహా గార్డెన్స్‌లో వారం రోజులపాటు ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరం ఈ నెల 23న ముగిసింది. క్యాంపులో క్రీడాకారిణులకు కబడ్డీ ఆటలో మెళకువలు, వ్యూహాలు, శారీరక దారుఢ్యం, జట్టు సమన్వయం, పోటీల్లో అనుసరించాల్సిన విధానాలపై శిక్షణ అందించారు. శిక్షణ సమయంలో క్రీడాకారిణులు ఎంతో ఉత్సాహంతో సాధన చేస్తూ తమ ప్రతిభను మెరుగుపరుచుకున్నారు. క్యాంపులో మంచి ప్రతిభ కనబరిచిన 14 మంది క్రీడాకారిణులు ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు వేములవాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో కామారెడ్డి జిల్లా తరఫున పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సీహెచ్ రాజన్న, అధ్యక్షులు బాణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కబడ్డీ క్రీడకు మంచి ఆదరణ ఉందని, ముఖ్యంగా బాలికలు కబడ్డీలో ప్రతిభను చాటడం అభినందనీయమని అన్నారు. క్రీడాకారిణులు క్రమశిక్షణతో సాధన చేసి రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో జిల్లా నుంచి మరింత మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణులను పీటీస్, సీనియర్ క్రీడాకారులు, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి కామారెడ్డి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# డోంగ్లీ మండలంలో పలు గ్రామంలో వర్షం





**డోంగ్లీ సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలంలోని, మోఘ, లింబూర్, చిన్న టాక్లి, సిర్పూర్ గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం వర్షం కురిసింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉండగా మధ్యాహ్నం వర్షం ప్రారంభమైంది. దీంతో వాతావరణం చల్లబడింది. వర్షంతో పంటలకు అవసరమైన తేమ లభించడంతో వ్యవసాయ పనులకు అనుకూలంగా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# లింగంపేట్ మండలంలో పంటల వివరాల సేకరణ



**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 23** ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన పంటల వివరాల సేకరణ డిజిటల్ క్రాఫ్ట్ ద్వారా సర్వేను క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించినట్లు వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంతోష్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలకు ఈ వివరాలు ప్రామాణికంగా ఉపయోగపడే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా సర్వే నిర్వహించాలని సూచించారు మంగళవారం లింగంపేట మండలంలోని పరమల్ల, శెట్టిపల్లి, సంగారెడ్డి, గ్రామాల్లో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ప్రక్రియ పరిశీలించి ఆయన రైతులకు సర్వేయర్లకు పలు సూచనలు చేశారు, రైతుల సర్వే నంబర్ల వారిగా వారు సాగు చేస్తున్న పంటలు ఎలాంటి పొరపాట్లు లేకుండా కచ్చితంగా నమోదు చేయాలని అన్నారు సర్వేయర్లు ఆన్ లైన్ పంట వివరాలు నమోదు చేసిన అనంతరం రైతు మొబైల్ కు సాధారణ మెసేజ్ వస్తుందని తమ సర్వే నెంబర్లు నమోదు చేసిన పంటల వివరాలు తప్పులు ఉంటే మెసేజ్ వచ్చినా 72 గంటలకు సంబంధిత విస్తీర్ణ అధికారిని సంప్రదించాలన్నారు రైతులు గ్రామాల్లోకి వచ్చే సర్వేయర్లను సర్వేలకు సహకరించి తమ సర్వే నంబర్ల పంట వివరాలను సరిగ్గా నమోదు చేసుకోవాలని సూచించారు, గ్రామాల వారీగా సర్వేయర్ల పేర్లు పరమల్ల గ్రామానికి ఈర్ల సాయిలు, శెట్టిపల్లి గ్రామానికి చెక్కరి దేవదాస్, సంగారెడ్డి గ్రామానికి మార్గం ఏసు, ఉన్నట్లు తెలిపారు

# ఏక్ పేడ్ మా,కే నామ్ నామ్" కార్యక్రమంలో ఆర్‌కే పబ్లిక్ స్కూల్ విద్యార్థుల భాగస్వామ్యం





**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 23** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన "ఏక్ పేడ్ మా,కే నామ్" కార్యక్రమంలో భాగంగా ఆర్‌కే పబ్లిక్ స్కూల్, విద్యార్థిని విద్యార్థులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, చెట్ల ప్రాముఖ్యతపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రామకృష్ణ హెడ్మాస్టర్ మమత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అటవీ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట.



**లింగంపేట్,ప్రజా జ్యోతి సెప్టెంబర్ 23.** లింగంపేట: ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ భూముల ఆక్రమణలపై అధికారులు చర్యలు చేపట్టారు. మంగళవారం 25 ఎకరాల ఆక్రమిత అటవీ భూములను స్వాధీనం చేసుకున్నారు. శెట్పల్లి ఫారెస్ట్ లోని 722 కంపార్ట్మెంట్ నెంబర్లో ఆక్రమణలకు గురైన సుమారు 15 ఎకరాల అటవి భూమిని, లింగంపేట్ మండలం అయ్యపల్లి ప్రాంతంలో 15 ఎకరాలు అటవీ భూములను ఆక్రమించి సుమారు కిలోమీటర్ పొడుగునా వేసిన ఫెన్సింగ్ వైర్ ను స్వాధీనం చేసుకున్నారు అయ్యపల్లి తండా కు చెందిన మునవత్ లక్ష్మణ్ కు మరియు ఆక్రమణలకు పాల్పడిన పలువురిపై కేసులు నమోదు చేసి, ఒక బైక్‌ను సీజ్ చేశారు. ఆక్రమిత ప్రాంతాల్లో జేసీబీతో కందకాలు తవ్వి భూములను రక్షణలోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సయ్యద్ అశ్వక్, బీట్ ఆఫీసర్లు బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వానర సేన ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు..

పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో వానర సేన ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా గణనాథుడిని ప్రతిష్ఠించిన నాటి నుంచి వానర సేన కమిటీ సభ్యులు, యువత ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉత్సవాలను కొనసాగించారు. ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్న సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే వినాయక మండపం వద్ద భక్తుల సందడి నెలకొంది. వానర సేన కమిటీ సభ్యులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళహారతి సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు, యువత, చిన్నారులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భోజన ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వానర సేన కమిటీ సభ్యులు లోకోటి రాజు రావు, మామిడి బానుప్రసాద్ మాట్లాడుతూ.. వినాయకుడిని ప్రతిష్ఠించిన నాటి నుంచి గ్రామ ప్రజల సహకారంతో ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాల్లో పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించడం ద్వారా భక్తి భావంతో పాటు సేవా స్ఫూర్తి పెంపొందుతుందని పేర్కొన్నారు.

**గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా ఉత్సవాలు**

వినాయక నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చేలా చేస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. యువత ముందుండి ఉత్సవాలను నిర్వహించడం, గ్రామ పెద్దలు తమవంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. భక్తి, సేవ, సామాజిక ఐక్యతను చాటే విధంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా గ్రామంలో పరస్పర సహకారం, సోదరభావం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

**నిర్వాహకులను అభినందించిన గ్రామ పెద్దలు**

అన్నదాన కార్యక్రమానికి హాజరైన గ్రామ పెద్దలు వానర సేన కమిటీ సభ్యులను అభినందించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ గ్రామ ప్రజలందరినీ భాగస్వాములను చేయడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా వానర సేన ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ కొత్త మమత రాజు, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, కదరి మల్లేశ్, అశోక్,



స్వామి, మనోజ్, మహేందర్, చిన్న మహిపాల్, ప్రశాంత్ తదితరులతో పాటు వానర సేన కమిటీ సభ్యులు, యువత, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం అనంతరం భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**కామారెడ్డి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బ్రాంచ్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణకు సంబంధించిన తేదీలు, సమయాలు మరియు నిబంధనలను అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.నామినేషన్ ఫారాల పంపిణీ 24 ఉదయం 9:00 గంటల నుంచి కలెక్టరేట్‌లోని ఐ డి ఓ సి రూమ్ నంబర్ 111లో నామినేషన్ ఫారాలు అందుబాటులో ఉంటాయి. సవరించిన నామినేషన్ ఫారాలను సంబంధిత తహశీల్దార్ లేదా ఎంపీడీవో కార్యాలయాల నుంచి కూడా పొందవచ్చు.నామినేషన్ల స్వీకరణపూర్తి చేసిన నామినేషన్ పత్రాలను కలెక్టరేట్ మొదటి అంతస్తులోని రూమ్ నంబర్ 111లో ఎన్నికల అధికారికి సమర్పించాలి. నామినేషన్ల స్వీకరణ 24న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు మాత్రమే జరుగుతుంది. మధ్యాహ్నం 1:00 గంటల తర్వాత ఎలాంటి నామినేషన్లు స్వీకరించబడవు.ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థి పేరు తప్పనిసరిగా రెడ్ క్రాస్ ఓటర్ల జాబితాలో నమోదై ఉండాలి. నామినేషన్ ఫారంలో అభ్యర్థి పేరును ఓటర్ల జాబితాలో ఉన్న విధంగానే నమోదు చేయాలి. ఈ ఎన్నికల్లో ఎలాంటి గుర్తులు లేదా సింబల్స్ ఆధారంగా ఎన్నికలు నిర్వహించబడవు.ప్రతి అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసే సమయంలో రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాలి. అలాగే రూ. 10,000/- నామినేషన్ రుసుమును నగదు రూపంలో చెల్లించాలి. నామినేషన్ పత్రంతో పాటు అభ్యర్థికి ఒక ప్రతిపాదకుడు ఒక మద్దతుదారుడు ఉండటం తప్పనిసరి. అభ్యర్థి, ప్రతిపాదకుడు మరియు మద్దతుదారుల ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను నామినేషన్ పత్రాలతో పాటు సమర్పించాలి.నామినేషన్ల పరిశీలన25 న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నామినేషన్ల పరిశీలన నిర్వహించబడుతుంది.

నామినేషన్ల ఉపసంహరణ 26 న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. నామినేషన్ ఉపసంహరించుకున్నప్పటికీ చెల్లించిన నామినేషన్ రుసుము తిరిగి చెల్లించబడదు.

నామినేషన్ దాఖలు మరియు ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్‌లోని రూమ్ నంబర్ 111లో ఎన్నికల అధికారి/ఉప ఎన్నికల అధికారిని సంప్రదించవచ్చు. అదనపు సమాచారం కోసం 9989487624 నంబర్‌లో సంప్రదించాలని ఎన్నికల అధికారులు సూచించారు.ఉప ఎన్నికల అధికారిఅసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్నికల అధికారిపి. రామమోహన్‌జిల్లా సహకార అధికారికామారెడ్డి.

# పోషణ్ అభియాన్‌తో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం కోటాల్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్, సీడీపీఓ సుజాత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మాజ ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించి, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, విద్యా కార్యక్రమాల గురించి వివరాలు తెలుసుకున్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమం ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు సమతుల్య ఆహారం అందించేలా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు



మెరుగైన సేవలు అందేలా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యకు గ్రామ పంచాయతీ తరపున ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పోషణ్ అభియాన్ వంటి కార్యక్రమాల ద్వారా గ్రామ ప్రజల్లో ఆరోగ్యం, పోషకాహారంపై మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల హాజరు, వారికి అందుతున్న పౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రత, విద్యా బోధన తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశుభ్రంగా



ఉంచడంతో పాటు చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సురేఖ, వార్డు సభ్యులు గీత, లత, వీఓ అధ్యక్షురాలు లావణ్య, పంచాయతీ సెక్రటరీ దేవలక్ష్మి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థుల సహకారంతో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.


# కలెక్టరేట్‌లో జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో అధ్యక్షుడు వెంకటరెడ్డి, టీజీవో అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, టీఎన్జీవో సెక్రటరీ నాగరాజు, టీజీవో సెక్రటరీ సాయి రెడ్డి తదితరులు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయకుని ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# గణనాథునికి భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన






లాడేగావ్ రామ్ సేన గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు, భక్తులు

**జుక్కల్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**జుక్కల్ మండలంలోని లాడేగావ్ గ్రామంలో రామ్ సేన గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం గణనాథునికి ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి కుంకుమార్చన నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించి, ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమార్చన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండలి సభ్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ సేన గణేష్ మండలి సభ్యులు, మున్నూరు కాపు సంఘం సభ్యులు,మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీజే ఆపరేటర్ల పై కేసు నమోదు

**సదాశివనగర్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల పరిధిలో వినాయక నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా డీజేలకు ఎటువంటి అనుమతి లేదని పోలీసులు ముందస్తుగా స్పష్టంగా తెలియజేసినప్పటి కీపోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి డీజేలను వినియోగించిన ఘటనలపై పోలీసులు చర్యలు చేపట్టి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.ఎస్సై పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం ధర్మారావుపేట మరియు అమర్లబండ గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా అనుమతులు లేకుండా డీజేలను వినియోగించడంతో డీజేలను సీజ్ చేయడంతో పాటు, డీజే ఆపరేటర్లపై



కేసులు నమోదు చేయడం జరిగింది అన్నారు.అదేవిధంగా పోలీసుల సూచనలు మరియు నిబంధనలను ఉల్లంఘిస్తూ డీజేలను ఏర్పాటు చేసిన గణేష్ మండపాల నిర్వాహకులు (ఆర్గనైజర్లు) మరియు వారికి సహకరించిన వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేయడం జరిగిందిప్రజలు గణేష్ మండపాల నిర్వాహకులు మరియు నిమజ్జన నిర్వాహకులు పోలీసులు జారీ చేసిన నిబంధనలు మరియు సూచనలను తప్పనిసరిగా పాటించి శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించాలని పోలీసులు సూచించారు.నిబంధనలను ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా డీజేలు లేదా ఇతర శబ్ద పరికరాలను వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి గణేష్ నిమర్జనాలకు డీజే లకు ఎలాంటి పర్మిషన్ లేదు కావున సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల వినాయక మండపాల నిర్వాహకులు డీజే వినియోగిస్తే చర్యలు చట్టపరమైన చర్యలకు అర్హులన్నారు దీని దృష్టిలో ఉంచుకొని డీజే లు వినాయకుల నిమర్జనం సమయంలో వినియోగించరాదన్నారు.

# మాజీ కౌన్సిలర్ ఇమ్రాన్ తండ్రి మృతి అంతక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -23(ప్రజా జ్యోతి** )ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ. ఇమ్రాన్ తండ్రి సజ్జాద్ బుధవారం పరమపదించారు.విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెంటనే స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు.అనంతరం ఇమ్రాన్ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గజేంద్ర సేన గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నశాంతి కార్యక్రమం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -23(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద గల గజేంద్ర సేన గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నశాంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మన్ మాత్తమల్ భాగ్యవతి, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ హాజరయ్యారు.ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం గణేష్ మండలి సభ్యులు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మన్ భాగ్యవతి, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# ఐదేళ్లుగా లక్కీడ్రా సంప్రదాయం







కిష్టాపూర్‌లో శ్రీ సాయి గణేష్ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

**బీర్కూర్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో శ్రీ సాయి గణేష్ యువజన మండలి ఆధ్వర్యంలో లక్కీ డ్రా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది కూడా భక్తులు, గ్రామస్తుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. లక్కీ డ్రాలో మొత్తం ఐదు బహుమతులను విజేతలు దక్కించుకున్నారు. కొబ్బరికాయ బహుమతిని గౌరారం నాగరాజ్ (నాగారం), పూల దండను గైని అక్షిత (కిష్టాపూర్), తువ్వాలను పిట్లవార్ మోహన్ (ఎర్గి), సేపులను కేసరి మహిత (ఎడపల్లి) గెలుచుకున్నారు. ఇక ప్రధాన బహుమతిగా ఏర్పాటు చేసిన 5 కేజీల లడ్డూను మంద కృతికాదేవి (తిర్మలాపూర్) గెలుచుకున్నారు. లక్కీ డ్రా నిర్వహిస్తున్న సమయంలో గ్రామస్తులు, భక్తుల్లో ఉత్కంఠ నెలకొంది. విజేతల పేర్లు ప్రకటించడంతో ఆయా విజేతలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రధాన బహుమతిగా 5 కేజీల లడ్డూ గెలుచుకున్న మంద కృతికాదేవిని మండలి సభ్యులు అభినందించారు. శ్రీ సాయి గణేష్ యువజన మండలి సభ్యులు మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాల్లో భక్తులను భాగస్వాములను చేయడంతో పాటు గ్రామంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో గత ఐదు సంవత్సరాలుగా లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి గణేష్ యువజన మండలి సభ్యులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్‌లో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

**భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికిన భక్తులు**

**పోలీసుల పటిష్ట బందోబస్తు.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ముగింపు**




**బీర్కూర్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని వివిధ గణేష్ మండళ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్లి కిష్టాపూర్ పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యువకులు, భక్తులు ఉత్సాహంగా నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. డప్పులు, భక్తి గీతాలు, జై గణేశ్ నినాదాలతో గ్రామంలో సందడి నెలకొంది. మహిళలు, చిన్నారులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. చెరువు వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నారు. మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగియడంతో గ్రామ ప్రజలు, గణేష్ మండలి సభ్యులు, పోలీసు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండళ్ల నిర్వాహకులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాబ్ ఎక్కుతుండగా ముద్దుపెట్టుకున్న సెక్యూరిటీ గార్డ్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సెక్యూరిటీ గార్డ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందిరానగర్ ప్రాంతంలో ఈ ఘటన వెలుగుచూసింది. ఓ మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి క్యాబ్ ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా, రాజ్‌కుమార్ అనే సెక్యూరిటీ గార్డ్ ఆమె వద్దకు వచ్చాడు. ఒక్కసారిగా ఆమెను పక్కకు లాగి బలవంతంగా ముద్దు పెట్టుకున్నాడు. ఈ ఆకస్మిక పరిణామంతో గ్రాంతికి గురైన బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని ఝార్ఖండ్‌కు చెందిన రాజ్‌కుమార్‌గా గుర్తించి, అదుపులోకి తీసుకున్నారు. పారిపోయిన నిందితుడు జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సెక్యూరిటీ గార్డు రాజ్‌కుమార్‌గా గుర్తించిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా, టెక్నాలజీ సాయంతో అతడిని అరెస్ట్ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు. నిందితుడిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నడిరోడ్డుపై జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది: జూరాల నీటి విడుదలపై కేటీఆర్

**హైదరాబాద్ :** జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. "పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప" అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ... తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన పాలమూరు అన్నదాతల పోరాట పటిమ గొప్పదని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. కాలువలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్న విపత్కర పరిస్థితుల్లో రైతులు చేసిన సమరశీల పోరాటం అత్యంత స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వాన్ని రైతులు ముల్లుగర్రతో తట్టి నిద్రలేపి, నీటిని విడుదల చేసేలా పరుగులు పెట్టించారని కేటీఆర్ ప్రశంసించారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జనం

డోలు సప్పుల మధ్య నృత్యాలతో ఘనంగా శోభాయాత్ర

పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగి, బుధవారం గణనాథుని నిమజ్జన కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. గత పది రోజులుగా గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి భక్తులు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తూ భక్తిభావంతో పూజలు చేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం గణనాథుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం నిమజ్జన శోభాయాత్రను నిర్వహించారు. డోలు సప్పుల మధ్య యువత, చిన్నారులు, గ్రామస్థులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. గణపతి బప్పా మోరియా నినాదాలతో గ్రామ వీధులు మార్మోగాయి. మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. శోభాయాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా సాగుతూ నిమజ్జన ప్రదేశానికి చేరుకుంది. అనంతరం భక్తుల సమక్షంలో గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పది రోజుల పాటు గణనాథునికి పూజలు నిర్వహించిన భక్తులు, ఉత్సవాలు విజయవంతంగా ముగియడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో రాఘవపూర్ గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల్ నరేష్ పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సహకరించిన గ్రామస్థులు, యువత, ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు.

## బాన్సువాడలో ఆటో బోల్తా.. యువతి మృతి

**అతివేగమే ప్రమాదానికి కారణం.. కేసు నమోదు చేసిన పోలీసులు**




**బాన్సువాడ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** బాన్సువాడ మండలంలో ఆటో బోల్తా పడిన ఘటనలో ఓ యువతి మృతి చెందింది. ఈ ప్రమాదం బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మహ్మద్‌నగర్ మండలం సింగీతం గ్రామానికి చెందిన కంచం ఇందు (21) బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో బగవాన్ బాబాకు చెందిన ఏపీ 28 టీబీ 4201 నంబర్ ఆటోలో సింగీతం నుంచి బాన్సువాడ వైపు బయలుదేరింది. మార్గమధ్యంలోని కొయ్యగుట్ట వద్ద ఆటో డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇందుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఇందు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తల్లి కంచం లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తుల శ్రీధర్ తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## గణనాథునికి ఘన వీడ్కోలు.. బీర్కూర్‌లో ప్రశాంత నిమజ్జనం



బాజన్ చెరువు వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించిన తహసీల్దార్ సవాయిసింగ్

అధికారుల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు.. పోలీసుల పటిష్ట బందోబస్తు

**బీర్కూర్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండల కేంద్రంలో బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరిగింది. నవరాత్రుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథునికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. వివిధ గణేష్ మండళ్ల ఆధ్వర్యంలో విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి బాజన్ చెరువులో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని తహసీల్దార్ సవాయిసింగ్ దగ్గరుండి పర్యవేక్షించారు. బాజన్ చెరువు వద్ద ఏర్పాటు చేసిన భద్రతా, నిమజ్జన ఏర్పాట్లను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములుతో కలిసి పరిశీలించారు. గణేష్ మండళ్ల నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేసి సహకరించాలని తహసీల్దార్ సూచించారు.

### బాజన్ చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. విగ్రహాలను సురక్షితంగా నిమజ్జనం చేసేందుకు గంగపుత్రులను ఏర్పాటు చేశారు. వారి సహకారంతో వాహనాల్లో తీసుకువచ్చిన గణేష్ విగ్రహాలను క్రమపద్ధతిలో చెరువులో నిమజ్జనం చేశారు. చెరువు వద్ద రద్దీని నియంత్రించేందుకు నిమజ్జనానికి వచ్చిన వాహనాలను ఒక్కొక్కటిగా చెరువు సమీపంలోకి అనుమతించారు. చిన్నపిల్లలు చెరువు వద్దకు వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. నిర్వాహకులు, భక్తులు అధికారులకు సహకరిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు.

### పోలీసుల పటిష్ట బందోబస్తు

బీర్కూర్ ఎస్సై రాములు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బాజన్ చెరువు వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రెవెన్యూ, పంచాయతీ, పోలీసు శాఖల సమన్వయంతో నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. గణేష్ విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యే వరకు అధికారులు, పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో బీర్కూర్ మండల కేంద్రంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

# వచ్చే నెలలో ధాన్యం కొనుగోళ్లు

**8,283 కేంద్రాలు.. 65 లక్షల టన్నుల వడ్ల సేకరణ లక్ష్యం**

**బోనస్‌కు 'అగ్రిస్టాక్ ఫార్మర్ ఐడీ'తప్పనిసరి**

**గోదాములు, హమాలీలు, రవాణాపై ప్రత్యేక దృష్టి**



హైదరాబాద్: వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ సర్వం సిద్ధం చేస్తోంది. అక్టోబర్ మొదటి వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా కొనుగోళ్లు ప్రారంభించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఈ సీజన్‌లో 8,283 కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, క్లీనర్లు, ఆరబెట్టే యంత్రాలు అందుబాటులో ఉంచే ఏర్పాట్లు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు నుంచి మిల్లులకు తరలింపు వరకు ఎక్కడా ఇబ్బంది రాకుండా స్టోరేజ్--హమాలీ--ట్రాన్స్‌పోర్ట్ (ఎస్‌హెచ్‌టీ) వ్యూహాన్ని అమలు చేయనున్నారు.

### ఫార్మర్ ఐడీ ఉంటేనే....

సన్నరకం ధాన్యం పండించే రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కి అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించనున్నారు. అయితే బోనస్ పొందేందుకు రైతులకు 'అగ్రిస్టాక్ ఫార్మర్ ఐడీ'తప్పనిసరి చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చిన రైతుల ఖాతాల్లో బోనస్ నేరుగా జమ చేస్తారు. బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం 1638, డబ్ల్యూజీఎల్ 44, కేఎన్ఎం 7715 రకం ధాన్యం పండించిన రైతులకే ప్రభుత్వం బోనస్ అందజేయనుంది. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తరలించేలా గోదాములను సిద్ధం చేస్తున్నారు. అవసరమైతే వినియోగంలో లేని రైస్‌మిల్లులు, ఫంక్షన్ హాళ్లు, ఇతర ప్రత్యామ్నాయ ప్రదేశాలను కూడా నిల్వకు ఉపయోగించనున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలను ఎక్కించేందుకు, దించేందుకు సరిపడా హమాలీలతోపాటు రవాణా వాహనాలను కూడా సిద్ధం చేయనున్నారు.

### ప్రతి మిల్లుపై నిఘా

ధాన్యం మిల్లింగ్ దశలో అక్రమాలకు తావులేకుండా ఫిజికల్ వెరిఫికేషన్ (పీవీ) మొబైల్ యాప్‌ను ఉపయోగించనున్నారు. మండల, జిల్లా స్థాయి అధికారులు ఈ యాప్ ద్వారా రైస్ మిల్లుల్లో ప్రతివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. ధాన్యం నిల్వలు, రికార్డులు, మిల్లింగ్ ప్రక్రియను పరిశీలించి వివరాలను నమోదు చేయనున్నారు. తప్పుడు రికార్డులు సృష్టించడం, లెక్కల్లో తేడాలు చూపించడం, ధాన్యం విషయంలో అక్రమాలకు పాల్పడడం వంటి వాటిని తీవ్రంగా పరిగణించనున్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలోనూ, మిల్లింగ్ దశలోనూ అవకతవకలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ నిర్ణయించింది. తప్పుడు రికార్డులు సృష్టించినా, లెక్కల్లో మోసాలకు పాల్పడినా క్రిమినల్ కేసులు నమోదు చేసేలా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అధికారులను ఆదేశించారు. ధాన్యం తరలింపులో పారదర్శకతకు ప్రతి రవాణా వాహనానికి జీపీఎస్ ఆధారిత వాహన లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్ (వీఎల్‌టీఎస్) తప్పనిసరి చేశారు.

### జిల్లాల వారీగా సమీక్ష

వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు జరుగుతున్న ఏర్పాట్లపై మంగళవారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఎం.స్టీఫెన్ రవీంద్ర అన్ని జిల్లాల పౌర సరఫరాల అధికారులు, మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. 8,283 కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, రవాణా వాహనాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## బిజినెస్

### ఆదివారం కూడా పనిచేయనున్న బ్యాంకులు.. మూడు రోజుల సమ్మె నేపథ్యంలో నిర్ణయం



వచ్చే ఆదివారం, సెప్టెంబర్ 27న దేశంలోని బ్యాంకులు పనిచేయనున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు, గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకులు ఆదివారం కూడా పని చేస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సెప్టెంబర్ 28–30 వరకు మూడు రోజులపాటు బ్యాంకు సిబ్బంది సమ్మె చేయబోతున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ప్రకటించిన సంగతి తెలిసిందే. వరుసగా మూడు రోజులపాటు బ్యాంకులు పని చేయకపోవడం వల్ల వినియోగదారులకు ఇబ్బంది కలుగుతుందని, అందువల్ల ఆదివారం సెలవు రోజైనప్పటికీ బ్యాంకులు పనిచేసేలా నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. ప్రజల బ్యాంకింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. బ్యాంకులు, ఏటీఎంలు సెప్టెంబర్ 27 వరకు పూర్తిస్థాయిలో పని చేయాలని ఇటీవల ఆర్బీఐ ఆదేశించింది. ఈ నెల 26 నాలుగో శనివారం బ్యాంకులు పని చేయవు. అలాగే, 27వ తేదీ ఆదివారం సెలవు. ఆ తర్వాత 28, 29, 30.. ఇలా మూడు రోజులు సమ్మె. దీంతో వరుసగా ఐదు రోజులు సెలవులు రావడం వల్ల వినియోగదారులు ఇబ్బంది పడతారు. అందుకే..సెప్టెంబర్ 27, ఆదివారం బ్యాంకులు పని చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనికి ఆర్బీఐ కూడా ఆమోదం తెలిపింది. దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మాత్రమే ఆదివారం పని చేస్తాయి. సమ్మె వల్ల కలిగే ఇబ్బందుల గురించి వివిధ బ్యాంకులు ముందుగానే వినియోగదారులకు సమాచారం అందిస్తున్నాయి. వినియోగదారులు కూడా ఈ సమ్మెకు అనుగుణంగా ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది.

### షేర్లన్నీ అమ్మేసి.. పైన్ ల్యాబ్స్ నుంచి మాస్టర్‌కార్డ్ ఔట్




**న్యూఢిల్లీ:** గ్లోబల్ పేమెంట్స్ సొల్యూషన్స్ దిగ్గజం మాస్టర్‌కార్డ్ తాజాగా పైన్ ల్యాబ్స్ నుంచి పూర్తిగా వైదొలగింది. బీఎస్ఈ బ్లాక్ డీల్స్ వివరాల ప్రకారం షేరుకి రూ. 187.75 సగటు ధరలో 4.31 శాతం వాటాకు సమానమైన 4,97,24,182 షేర్లు విక్రయించింది. తద్వారా దాదాపు రూ. 934 కోట్లు అందుకుంది. అనుబంధ సంస్థ మాస్టర్‌కార్డ్ ఆసియా పసిఫిక్ పీటీఈ ద్వారా 13 డీల్స్ ద్వారా వాటాను అమ్మివేసింది. కొటక్ మహీంద్రా, ఎడిల్‌వీజ్, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ తదితర మ్యూచువల్ ఫండ్స్‌తోపాటు.. ఐసీఐసీఐ ప్రు డెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈ వాటాలను కొనుగోలు చేశాయి. విదేశీ ఇన్వెస్టర్ సంస్థలు గోల్డ్‌మన్ శాక్స్, మోర్గాన్ స్టాన్లీ, సిటీగ్రూప్ గ్లోబల్ సింగపూర్, బీఎన్‌పీ పారిబాస్ అర్బిట్రేజ్, సొసైటీ జనరాలి తదితరాలు సైతం పైన్ ల్యాబ్స్ షేర్లను సొంతం చేసుకున్న జాబితాలో చేరాయి.

# ‘కాస్’ సవాళ్లకు సెబీ చెక్!

## క్యాష్ మార్కెట్ ముగింపు ధర డీలింక్




క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా డెరివేటివ్స్ ఎక్స్‌పైరీ రోజు నమోదవుతున్న సెటిల్‌మెంట్ ధరలు, ఇతర ససంబంధిత సమస్యలపై దృష్టి పెట్టింది. ఇందుకు ఈ నెల మొదట్లోనే కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేసింది. మార్కెట్ పార్టిసిపెంట్ల ఆందోళనలకు తెరదించే ప్రయత్నంలో భాగంగా పబ్లిక్ నుంచి సూచనలు, సలహాలను ఆహ్వానించింది. తద్వారా ఎక్స్‌పైరీ రోజు సెటిల్‌మెంట్ ధరల ఇండెక్స్, సింగిల్ స్టాక్ డెరివేటివ్స్‌లో సవాళ్లకు చెక్ పెట్టే యోచనలో ఉంది. దీనిలో భాగంగా క్యాష్ మార్కెట్ ముగింపు ధరను ఎఫ్అండ్‌వో సెటిల్‌మెంట్ ధరలతో డీలింక్ చేయనుంది. అంతేకాకుండా ముగింపు వేలం(కాస్) సమయంలో లైవ్ ఇండికేటింగ్ ఇండెక్స్ విలువలను నిలిపివేయనుంది. ట్రేడర్లు 1 శాతానికి ఎగువన పెట్టే ఆర్డర్లను కొనసాగించేలా నిబంధనలను సవరించడం తదితరాలపై దృష్టిపెట్టినట్లు సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే తాజాగా వివరించారు. నిర్మాణాత్మక మార్కెట్‌లో భాగంగా తీసుకువచ్చి?చన కాస్ సంస్కరణలో సవరణలు చేపట్టనున్నట్లు మోర్గాన్ ఇండియా 11వ సదస్సు సందర్భంగా వెల్లడించారు. సెటిల్‌మెంట్ ధర నిర్ధారణలో రెండు అవకాశాలను ప్రతిపాదిస్తున్నట్లు తెలియజేశారు. కంటిన్యుయస్ ట్రేడింగ్ సెషన్(సీటీఎస్)లో చివరి 30 నిమిషాలు, కాస్‌లో చివరి 10 నిమిషాల లావాదేవీలను వాల్యూమ్ వెయిటెడ్ సగటు ధర(వీడబ్ల్యూఏపీ), సెటిల్‌మెంట్ ధరతో మిక్స్ చేయడం(బ్లెండెడ్) వీటిలో ఒకటికాగా.. ఫిక్స్‌డ్ వెయిట్ పద్ధతిలోకాకుండా వాస్తవిక ట్రేడెడ్ విలువ ఆధారంగా మదింపు చేయనున్నారు. రెండో ఆప్షన్‌లో భాగంగా ప్రస్తుత సీటీఎస్ పరిమాణం వీడబ్ల్యూఏపీ మెథడాలజీని కొనసాగించనుంది. అయితే సీటీఎస్‌లో భాగంగా చివరి 30 నిమిషాల లావాదేవీలను మాత్రమే పరిగణిస్తారు.

## రిస్కుల్లో భారత ఆర్థిక వృద్ధి.. డీబీఎస్ బ్యాంక్ అంచనా

**న్యూఢిల్లీ:** భారత ఎకానమీ వృద్ధికి ద్రవ్యోల్బణం, లిక్విడిటీపరమైన రిస్కులు పొంచి ఉన్నాయని డీబీఎస్ బ్యాంక్ వెల్లడించింది. ఇంధనాల ధరలు అధిక స్థాయిలో కొనసాగుతుండటం, కఠినతర ఆర్థిక పరిస్థితులు మొదలైన అంశాల వల్ల కార్యకలాపాలపై ప్రభావం పడనుందని పేర్కొంది. దీనితో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో వృద్ధి ఒక మోస్తరు స్థాయికే పరిమితం కావొచ్చని డీబీఎస్ బ్యాంక్ ఈడీ, సీనియర్ ఎకానమిస్ట్ రాధికా రావు విశ్లేషించారు. 2026 ఆర్థిక సంవత్సర వృద్ధి గణాంకాలను 7.8 శాతానికి సవరిస్తూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సర వృద్ధి సగటున 7.3 శాతంగా ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. వస్తు, సేవల పన్నుల వసూళ్లు, ఈ--వే బిల్లులు, విద్యుత్ డిమాండ్, డిజిటల్ చెల్లింపులు పటిష్టంగా ఉన్నాయని..కాకపోతే ద్రవ్యోల్బణం కీలక రిస్న?కగా మారుతోందని చెప్పారు. వర్షపాతం సగటు స్థాయి కంటే తక్కువగా ఉండటం, ఎల్ నినో రిస్న?కలు పెరగడం వల్ల పంటల దిగుబడిపై ఒత్తిడి ఎక్కువగా ఉండొచ్చని రాధికా రావు వివరించారు.



# చెలరేగిన భారత బౌలర్లు.. 171 పరుగులకే ఆసీస్ ఆలౌట్



ఆస్ట్రేలియా– ‘ఎ’ జట్టుతో తొలి అనధికారిక టెస్టు మ్యాచ్‌లో భారత్– ‘ఎ’ బౌలర్లు అదరగొట్టారు. కంగారూ టాపార్డర్‌ను కకావికలం చేసి ఆది నుంచే చుక్కలు చూపించారు. భారత బౌలర్ల విజృంభణ కారణంగా ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 171 పరుగులే చేసి ఆలౌట్ అయింది.

**పుదుచ్చేరి వేదికగా**

కాగా భారత్– ‘ఎ’ జట్టుతో రెండు అనధికారిక టెస్టులు, మూడు అనధికారిక వన్డేలు ఆడేందుకు ఆసీస్ పురుషుల జట్టు ఇండియాకు వచ్చింది. ఇందులో భాగంగా అన్ని మ్యాచ్‌లు పుదుచ్చేరిలో నిర్వహించనున్నారు. ఈ క్రమంలో మంగళవారం మొదలైన తొలి అనధికారిక టెస్టులో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది.

**కుశాగ్రా సెంచరీ**

ఓపెనర్ సాయి సుదర్శన్ (57), ఆల్‌రౌండర్ తనుశ్ కొటియాన్ (69) అర్ధ శతకాలు బాదగా.. బుధవారం నాటి రెండో రోజు ఆట సందర్భంగా కుమార్ కుశాగ్రా శతకం పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా 240 బంతులు ఎదుర్కొన్న ఈ వికెట్ కీపర్ బ్యాటర్.. 12 ఫోర్ల సాయంతో 113 పరుగులు రాబట్టాడు. మిగిలిన వారిలో అన్షుల్ కాంబోజ్ (23) చెప్పుకోదగ్గ స్కోరు చేశాడు.

**ఆసీస్ టాపార్డర్ కుదేలు**

ఫలితంగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 117.3 ఓవర్లు ఆడి 334 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఈ క్రమంలో రెండో రోజు బ్యాటింగ్ మొదలుపెట్టిన ఆసీస్‌కు ఆది నుంచే షాకులు తగిలాయి. ఓపెనర్ కాంప్‌బెల్ కెల్లావే (2), వన్‌డౌన్ బ్యాటర్ నాథన్ మెక్‌స్వీనీ (0) పూర్తిగా విఫలం కాగా.. కెప్టెన్ పీటర్ హ్యాండ్స్‌కోంబ్ (8) కూడా నిరాశపరిచాడు. మరో ఓపెనర్ సామ్ కొన్‌స్టాస్ (76 బంతుల్లో 25), జేసన్ సంఘా కలిసి (64 బంతుల్లో 46) ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. అయితే, షమ్స్ ములాని సంఘాను అవుట్ చేసి ఈ జోడీని విడదీయగా.. తుషార్ దేశ్‌పాండే కొన్‌స్టాస్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు.

**షమ్స్ ములానికి నాలుగు వికెట్లు**

ఆ తర్వాత ఆసీస్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. వికెట్ కీపర్ బ్యాటర్ జోష్ ఫిలిప్ (14) స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరగా.. ఆల్‌రౌండర్ లియామ్ స్కాట్ 26 పరుగులు చేయగలిగాడు. మిగిలిన వారిలో ఫెర్గూస్ 13, టాడ్ మర్ఫీ 12, బ్రెండన్ డాగెట్ 13 పరుగులు చేయగా.. కోరే రొచిసియోలి 4 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ క్రమంలో బుధవారం నాటి ఆట పూర్తయ్యేసరికి 55.3 ఓవర్లలో ఆసీస్ 171 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో లెఫ్టార్మ్ స్పిన్నర్ షమ్స్ ములాని నాలుగు వికెట్లతో చెలరేగగా.. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ తనుశ్ కొటియాన్ రెండు, పేసర్లు తుషార్ దేశ్ పాండే రెండు, అన్షుల్ కాంబోజ్, ప్రఫుల్ హింగే తలా ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 171 పరుగులకే ఆలౌట్ కావడంతో భారత్‌కు 163 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.



## స్పోర్ట్స్

### బ్యాడ్మింటన్‌లో కాంస్యంతో సరి.. ఫైనల్‌కు చేరిన రోషిబిన



**ఇంటర్నెట్ డెస్క్:** ఆసియా క్రీడల్లో నాలుగో రోజు భారత్‌కు నాలుగు పతకాలు వచ్చాయి. వెయిట్ లిఫ్టింగ్‌లో మీరాబాయి చాను రజతం గెలుచుకోగా.. స్కీట్ పురుషుల, మహిళల విభాగంలో కాంస్యాలు వరించాయి. తాజాగా భారత్ ఖాతాలో మరో కాంస్యం వచ్చి చేరింది. బ్యాడ్మింటన్ పురుషుల టీమ్ ఈవెంట్‌లో భారత్ సెమీస్‌లో ఓడిపోయింది. దీంతో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. వుషు అథ్లెట్ రోషిబిన అద్భుతం చేసింది. వరుసగా రెండోసారి ఆసియా గేమ్స్ ఫైనల్‌కు చేరుకుంది. గత ఎడిషన్‌లో రోషిబిన రజతం నెగ్గింది. అంతకుముందు 2018లో కాంస్యం సాధించింది.

**చైనా చేతిలో ఓటమి..**

సెమీస్‌లో భారత పురుషుల బ్యాడ్మింటన్ జట్టుకు తీవ్ర పోటీ ఎదురైంది. డిఫెండింగ్ ఛాంపియన్ చైనా ముందు నిలవలేకపోయింది. చివరికి 1–3 తేడాతో భారత్‌పై చైనా విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో లక్ష్య సేన్ ఓడిపోగా. సాత్విక్ – చిరాగ్ శెట్టి అద్భుతంగా ఆడి తొలి డబుల్స్‌లో గెలిచారు. అయితే, రెండో డబుల్స్‌తోపాటు సింగిల్స్‌లో భారత ప్లేయర్లు తేలిపోయారు. సింగిల్స్‌లో ఆయుష్ శెట్టి.. డబుల్స్‌లో అర్జున్ – హరిహరణ్ కూడా ఓటమితో భారత్ సెమీస్‌లోనే వెనుదిరిగింది. దీంతో చైనా ఫైనల్‌కు చేరుకుంది.

**కబడ్డీలో సెమీస్‌కు..**

పురుషుల కబడ్డీ టీమ్ అదరగొట్టేస్తోంది. హ్యాట్రిక్ విజయాలతో సెమీస్‌కు దూసుకెళ్లింది. దీంతో పతకం ఖాయం చేసుకుంది. గ్రూప్ స్టేజ్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. ఏ దశలోనూ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వలేదు. చివరికి 48–25 తేడాతో భారత్ విజయం సాధించింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో 11 పతకాలు ఉన్నాయి. అందులో ఒక స్వర్ణం, ఐదు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి. పట్టికలో 13వ స్థానంలో ఉంది. చైనా (58), జపాన్ (48), దక్షిణ కొరియా (29), కజకిస్తాన్ (14), థాయ్‌లాండ్ (6) టాప్ –5లో కొనసాగుతున్నాయి.



# మహేష్ బాబు 'వారణాసి' షూటింగ్ పూర్తి.. ఇక చివరి దశ పనులు జరుపుకుంటున్న రాజమౌళి చిత్రం!

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భారీ చిత్రం 'వారణాసి'. గ్లోబల్ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. రాజమౌళి గత చిత్రాలకు భిన్నంగా మరింత విస్తృతమైన ప్రపంచాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల్లో ఒకటిగా 'వారణాసి' నిలుస్తోంది. ఈ సినిమా ద్వారా మహేష్ బాబు తొలిసారి రాజమౌళితో కలిసి పనిచేస్తుండటంతో అభిమానుల్లోనే కాకుండా సినీ వర్గాల్లోనూ ఈ చిత్రంపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా అంతర్జాతీయ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని కథ, పాత్రలు, చిత్రీకరణ, నిర్మాణ విలువలను రూపొందిస్తున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే పలు సందర్భాల్లో వెల్లడించింది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. 'వారణాసి'లో మహేష్ బాబు చేయాల్సిన షూటింగ్ భాగం పూర్తయినట్లు తెలుస్తోంది. దీంతో ఇక మహేష్ బాబు తన తదుపరి పనులపై దృష్టి పెట్టేందుకు సిద్ధమవుతున్నారనే చర్చ మొదలైంది. అయితే చిత్ర బృందం నుంచి ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రాజమౌళి సినిమా అంటే ప్రతి సన్నివేశాన్ని అత్యంత జాగ్రత్తగా తెరకెక్కించడం, అవసరమైన స్థాయిలో భారీ సెట్స్, విజువల్ ఎఫెక్ట్స్, యాక్షన్ సన్నివేశాలు రూపొందించడం సహజం. అందుకే 'వారణాసి' షూటింగ్ విషయంలోనూ భారీ షెడ్యూల్స్ కొనసాగుతున్నాయి. మహేష్ బాబు తన భాగాన్ని పూర్తి చేసుకున్నా.. మిగిలిన నటీనటులతో కీలక సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం జరుగుతున్న చిత్రీకరణ ప్రకారం 'వారణాసి' ప్రధాన షూటింగ్ అక్టోబర్ మొదటి వారంలో పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే భారీ స్థాయి నిర్మాణం కావడంతో షూటింగ్ పూర్తయిన తర్వాత కూడా పోస్ట్ ప్రొడక్షన్, విజువల్ ఎఫెక్ట్స్, ఇతర సాంకేతిక పనులకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సినిమా కథ, నేపథ్యం, పాత్రల వివరాలను చిత్ర బృందం పూర్తిగా రహస్యంగా ఉంచుతోంది. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలు, టైటిల్‌కు సంబంధించిన సమాచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ముఖ్యంగా మహేష్ బాబు పాత్ర ఎలా ఉండబోతోంది? ప్రియాంక చోప్రా పాత్ర ఏ స్థాయిలో ఉంటుంది? పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్ర కథలో ఎలాంటి మలుపులు తీసుకురాబోతోంది? అనే ప్రశ్నలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.

# ప్యారడైజ్'.. నిజమైన ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బంది లేదన్న నాని



తన తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలపై వచ్చిన కోర్టు ఉత్తర్వుల విషయంలో నేచురల్ స్టార్ నాని పూర్తి స్పష్టత ఇచ్చారు. బెంగళూరు కోర్టు ఇచ్చిన ఇంజంక్షన్ ఆర్డర్ కేవలం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో సృష్టించిన ఫేక్ పోస్టులు, బాట్లకు మాత్రమే వర్తిస్తుందని, నిజమైన ప్రేక్షకుల అభిప్రాయాలకు కాదని తేల్చి చెప్పారు. సినిమా చూసి తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా పంచుకునే హక్కు ప్రేక్షకులకు ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' సినిమా టీజర్ విడుదలైనప్పటి నుంచి సోషల్ మీడియాలో కొందరు కావాలనే ఏఐ టెక్నాలజీ ఉపయోగించి నకిలీ, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు పోస్ట్ చేస్తున్నారని నిర్మాతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో, నిర్మాత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బెంగళూరు సివిల్ అండ్ సెషన్స్ కోర్టును ఆశ్రయించగా, సెప్టెంబర్ 19న న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంపై ముంబైలో జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో నాని మాట్లాడుతూ... కొంతమంది డబ్బులు ఇచ్చి బాట్లతో, ఏఐ టెక్నాలజీతో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పోరాటం అలాంటి వారిపైనే తప్ప, నిజమైన సినీ ప్రియులపై కాదని ఆయన వివరించారు. సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు తమ విమర్శలను, అభిప్రాయాలను ఎలాంటి భయం లేకుండా చెప్పవచ్చని భరోసా ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా రేపు (సెప్టెంబర్ 24) 'ది ప్యారడైజ్' విడుదల కానుంది. ఇప్పటికే సెప్టెంబర్ 23 రాత్రి పలు నగరాల్లో ప్రత్యేక ప్రీమియర్ షోలు ప్రారంభమయ్యాయి. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.



# మనం పార్టీ ఎప్పుడు ప్రారంభిస్తున్నాం? ఎయిర్‌పోర్ట్‌లో ధనుశ్‌కు ఊహించని ప్రశ్న, నవ్వుతూ దాటేసిన హీరో!

కోలీవుడ్ టాలెంటెడ్ హీరో ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సంచలన చిత్రం 'రాయన్' కు ఉత్తమ తమిళ చిత్రంగా జాతీయ అవార్డు దక్కిన విషయం తెలిసిందే. ఈ వేడుకల అనంతరం చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పయణమవుతున్న సమయంలో మీడియా ప్రతినిధులు ఆయనను చుట్టుముట్టారు. ఈ సందర్భంగా అక్కడున్న ఒక మీడియా రిపోర్టర్ సరదాగా ధనుష్‌ను ఉద్దేశించి, (మనం రాజకీయ పార్టీ ఎప్పుడు ప్రారంభిస్తున్నాం?) అని ప్రశ్నించారు. సీఎం విజయ్ తర్వాత ధనుష్ కూడా పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్న వార్తల సందర్భంగా ఈ ప్రశ్నను రిపోర్టర్ అడిగారు. అయితే ఈ ఊహించని ప్రశ్నకు ధనుష్ ఎలాంటి సీరియస్ వ్యాఖ్యానాలు చేయకుండా, కేవలం చిరునవ్వు నవ్వుకుంటూ అక్కడి నుంచి సైలెంట్‌గా వెళ్లిపోయాడు ధనుష్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



# అదరగొట్టేసిన రష్మిక మందన్నా.. టాక్ ఆఫ్ ది టౌన్‌గా మైసా టీజర్ వ్యూస్

కన్నడ భామ రష్మిక మందన్నా తొలిసారి యాక్షన్ అవతార్‌లో కనిపించబోతున్న ప్రాజెక్ట్ మైసా పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవువూ సినిమాపై అంచనాలు పెంచేస్తుందని తెలిసిందే. ఇక రెండు రోజుల క్రితం లాంచ్ చేసిన టీజర్ రష్మిక మందన్నాలోని మరో యాంగిల్‌ను చూడబోతున్నట్టు చెప్పేస్తుంది. డీగ్లామరైజ్‌డ్‌గా యాక్షన్ అవతార్‌లో గూస్‌బంప్స్ తెప్పించే యాక్టింగ్‌తో అదరగొట్టేస్తుంది. మైసా టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. టీజర్ లాంచ్ చేసిన కొన్ని గంటల్లోనే 25 మిలియన్లకుపైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలుస్తోంది. రష్మిక మందన్నా ఊహించని లుక్‌లో అదరగొట్టేస్తూ.. విజయశాంతిని గుర్తుకు తెస్తోందంటూ కామెంట్లు పెడుతున్నారు మూవీ లవర్స్. ఈ మూవీలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని టీజర్‌తో తెలిసిపోతుంది. మైసా సినిమాతో ఘుఙఅఅనతీఘు ాబశ్రీశ్రీవ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నాడు. డెబ్యూ డైరెక్టర్ ఎంట్రీతోనే బాక్సాఫీస్‌ను షేక్ చేయడం పక్కా అని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి.

# రూ. 100 కోట్ల వసూళ్లు.. 'మండాడి' టీమ్‌పై కమల్ హాసన్ ప్రశంసలు!

ప్రముఖ నటుడు సూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'మండాడి' ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల వసూళ్లను రాబట్టి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, లెజెండరీ నటుడు కమల్ హాసన్ ఈ చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. మత్స్యకారుల జీవితాలు మరియు సంప్రదాయ పడవ రేసుల (పాయ్ మార పడగు) నేపథ్యంలో మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సూరితో పాటు సుహాస్ కీలక పాత్రల్లో నటించారు. సెప్టెంబర్ 10న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఇప్పటివరకు ఈ చిత్రం రూ. 109.25 కోట్ల ప్రపంచవ్యాప్త వసూళ్లను సాధించింది. అయితే తాజాగా ఈ సినిమాను చూసిన కమల్ హాసన్ చిత్రబృందానికి కలుసుకుని సినిమాపై ప్రశంసల వర్షం కురిపించాడు. ఇక కమల్ హాసన్‌ను కలవడం తన జీవితంలో మరువలేని క్షణమని హీరో సూరి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. "డాక్టర్ కమల్ హాసన్ సర్, మీ నిస్వార్థమైన ప్రేమ, శక్తివంతమైన మాటలు, దీవెనలు మా మండాడి ప్రయాణాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి" అంటూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దర్శకుడు మతిమారన్ పుగళేంది కూడా స్పందిస్తూ, సినిమా రంగంలో సీనియర్ విద్యార్థి, నిరంతరం స్ఫూర్తినిచ్చే కమల్ హాసన్‌ను కలవడం సంతోషంగా ఉందని, తమ చిత్రాన్ని అభినందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రంలో ప్రతినాయక పాత్రలో నటించిన టాలీవుడ్ నటుడు సుహాస్ మాట్లాడుతూ, కొన్ని క్షణాలు మనల్ని నిశ్చేష్టులను చేస్తాయి. నట దిగ్గజం కమల్ హాసన్ సర్ పక్కన నిలబడటం నా కల సాకారమైన క్షణం అంటూ తన ఆనందాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967